నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
ఆదివారం | 21 సెప్టెంబరు 2025
పేజీలు 8





- పొంగిన పాలేరువాగు
- ఇళ్ళల్లోకి చేరిన వరదనీరు
- కూలిన మహావృక్షాలు, విద్యుత్ స్థంబాలు

# మహానంది మండలంలో వర్ష బీభత్సం

మహానంది మండలంలో వరుణ దేవుడు విశ్వరూపం చూపాడు. శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమైన వర్షం శనివారం ఉదయం వరకు భారీగా కురువడంతో మండలమంతా జలమయమైంది. మహానంది సమీపంలోని వ్యవసాయ కళాశాల వద్ద ఉన్న పాలేరువాగు ఉధృతంగా ప్రవహించింది. మహానంది నుంచి బోయిలకుంట్ల వైపు వెళ్ళే దారిలోని పాలేరు వాగు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నల్లమల అటవి నుంచి వచ్చే ఈ పాలేరు వాగు లోలెవెల్ బ్రిడ్జిపైన దాదాపు 7 అడుగుల మేర ప్రవహించింది.

**కూలిన వృక్షాలు, విద్యుత్ స్థంబాలు :** మహానంది క్షేత్ర పరిధిలోని దేవస్థానం పాత కార్యాలయం వద్ద కొన్ని ఏళ్ళ నాటి మహా వృక్షం నేలవాలింది. విద్యుత్ స్థంబాలు విరిగిపడ్డాయి. ఈ మహా వృక్షం నేలవాలే సమయంలో విద్యుత్ తీగెలపై పడటంతో కరెంటు తీగెలు తెగిపడ్డాయి. కూతవేటు ధూరంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉండటంతో అధికారులు అప్రమత్తమై విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారు. దీంతో ఏలాంటి ప్రమాదాలు సంభవించలేదు. విద్యుత్ అధికారులు వేగవంతం విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్దరణ పనులను నిర్వహించారు. ఏఈ ప్రభాకర్‌రెడ్డి సిబ్బందిచే వేగవంతంగా పనులు చేయించారు.

మహానంది, మేజర్‌న్యూస్ :

2లో

## ఉల్లి రైతులకు బాబు అండ

- రాష్ట్ర మంత్రి టి.జి భరత్



2లో

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

## పచ్చదనాన్ని కాపాడండి.. మొక్కలు నాటండి

- స్వచ్ఛ నంద్యాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- 529 ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు శ్రీకారం
- మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

2లో

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాను స్వచ్ఛ నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి అవసరమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం



నంద్యాల డంప్‌యార్డులో చెట్లను నాటుతున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న భీమవరం రోడ్డు డంప్ యార్డులో నిర్వహించిన స్వర్ణాంధ్ర...స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, కమిషనర్ శేషన్న, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాను స్వచ్ఛ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమీపంలోని చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నంద్యాల పరిశుభ్రతలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.

## ఉల్లి రైతులకు ఊరట

- హెక్టార్ కు రూ. 50వేలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- రేపటి నుండి రూ.1200లు మద్దతు ధర అమలు లో ఉండదు ఉల్లి పంటను ఎక్కడ మంచి ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చు. ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్‌కు సెలవు
- జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జిల్లా లోని ఉల్లి రైతులకు హెక్టారు కు రూ. 50 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం నుండి రూ.1200 లు మద్దతు ధర అమలు లో ఉండదని, రైతులు కళ్ళాల్లో కాని, లోకల్ ట్రేడర్స్ దగ్గర, ఇతర మార్కెట్లలో కాని, తమ ఉల్లి పంటకు ఎక్కడ మంచి ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు.



2లో

సూర్య www.suryaa.com



# మహానంది మండలంలో వర్ష బీభత్సం

(మొదటిపేజీ తరువాయి..)

ఇళ్ళల్లోకి చేరిన వరద నీరు – ఇబ్బందుల్లో ప్రజలు: మహానంది మండలంలో వరుణదేవుడు విజృంభించడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మహానంది గ్రామంలోని దేవస్థానం కాలనీలో గొల్ల సుబ్బమ్మ ఇంటిలోకి దాదాపు అడుగు మేర వర్షపు నీరు చేరి తీవ్రంగా నష్టపరిచింది. అలాగే గాజులపల్లె పంచాయతీ పరిధిలోని ఆంజనేయపురం గ్రామంలో ఇళ్ళల్లోకి వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలుగుదేశం నాయకురాలు శశికళ కొండారెడ్డి జేసీబీ సహాయంతో ఆంజనేయపురంలో వరద నీరు బయటకు పోయే విధంగా కాల్వలు తీయించడంతో ప్రజలు ఉపసమనం పొందారు.

**పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయండి – ప్రజల ఆవేదన :** తరాలు మారినా తలరాతలు మారని పాలేరు వాగుపై ఇప్పటికైనా అధికారులు రెండు కళ్ళు తెరచి పాలేరువాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల రైతులు, ప్రజలు, మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులు కోరుతున్నారు. పలు రాష్ట్రాల నుంచి తిరుపతి వెంకటేశ్వర స్వామి, విజయవాడ దుర్గమ్మను దర్శించుకొని మహానంది పుణ్య క్షేత్రానికి ఈ మార్గం గుండా వస్తుంటారు. వ్యయ, ప్రయాసాలతో వందల కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణం చేసిన భక్తులు ఇంకా రెండు కిలోమీటర్లు ప్రయాణిస్తే క్షేత్రానికి చేరుకుంటామన్న సమయంలో వర్షకాలంలో ఈ పాలేరు వాగు దగ్గర అవస్థలు పడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టితే మార్గం సుగమమౌతుందని ప్రజలు పేర్కొంటున్నారు. మండల రైతులు వర్షకాలంలో అరటి పంటను రవాణా చేసుకునేందుకు వారు పడే అవస్థలు వర్ణనాతీతం. కూటమి ప్రభుత్వం నాయకులు స్పందించి ఈ పాలేరు వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు.

**పాలేరువాగును పరిశీలించిన అధికారులు :** మహానంది సమీపంలోని పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మండల అధికారులు పరిశీలించారు. శనివారం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, విద్యుత్ ఏఈ ప్రభాకర్‌రెడ్డిలు పాలేరువాగును పరిశీలించి అధికారులను అప్రమత్తం చేశారు. రాకపోకలకు పాలేరు వాగు అంతరాయం ఏర్పడటంతో పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసి ఏలాంటి వాహనదారులు సాహసాలు చేయకుండా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మండలంలో వరదల వల్ల కలిగిన నష్టాలను లోతట్టు ప్రాంతాలలో జలమయమైన గ్రామాలను అధికారులు పరిశీలించారు. మట్టి మిద్దెలలో నివసించే వారు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెట్ల వద్ద, విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వీరి వెంట ఈవోఆర్డీ నాగేంద్రుడు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వీఆర్వో చలమయ్య, టీడీపీ నాయకుడు రాజ, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కుల చుట్టు బిగుసుకుంటున్న ఉచ్చు

- సూర్య కథనాలపై స్పందించిన మున్సిపాలిటి
- అధికార ప్రతిపక్షాల్లో అలజడి
- రిజిస్ట్రేషన్ల రద్దుకు సిద్ధమైన ముగ్గురు
- పొట్టి అయ్యన్న తెర వెనుక ఎవరూ !
- సూర్య చేతికి చిక్కిన కీలక పత్రాలు



వారసుల ఫిర్యాదులో నిలిచిపోయిన నిర్మాణం (ఫైల్‌ఫోటో)

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో భూ ప్రకంపనలో అక్రమార్కుల చుట్టు ఉచ్చు బిగుసుకుంటుంది. గత రెండు రోజులుగా సూర్య దినపత్రిక అందిస్తున్న వార్తా కథనాలపై నంద్యాల మున్సిపాలిటి స్పందించింది. నంద్యాల మున్సిపాలిటికి రిజిస్ట్రేషన్ చేసిన డాక్యూమెంట్ పత్రాలను నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి నకలు కాపిని తీసుకున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లను చేసుకున్న వారిలో ముగ్గురు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. భూ ప్రకంపనలో కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన పొట్టి అయ్యన్న తెర వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై సర్వత్రా చర్చ సాగుతుంది. అక్రమార్కుల్లో అధికార ప్రతిపక్షాలకు చెందిన వారు ఉండటంతో ఆయా పార్టీలలో అలజడి మొదలైంది. సూర్య చేతికి భూ ప్రకంపనలో కీలక పత్రాలు చిక్కాయి. పోలీసు విచారణ వేగవంతం కావడంతో ఈ భూ మాయజాలం నుంచి బయటపడే దారుల కోసం అక్రమార్కులు వ్యూహ ప్రతివ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. కొందరు అక్రమార్కులు పోలీసులకు చిక్కుకుండా తప్పించుకున్న వాడు ధన్యుడు సుమతి అన్న చందాన ఇతర ప్రాంతాల్లో తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. సర్వే నెంబర్ 428-5, 428-6లో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన బాధ్యులు తాము కొనుగోలు చేసిన వారిపై తాము చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వాలని ఒత్తిడి తీసుకొని వస్తున్నట్లు తెలుస్తోంది. 2007లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల పరంపర 2025 వరకు కొనసాగింది. ఆ సమయంలో పదుల సంఖ్యలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగి పోయాయి. ఆ స్థలాల వారసులు ఇప్పటికే తమ పెద్దల ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం మొదలు పెట్టడంతో అక్రమార్కులు ఇందులో నుంచి బయట పడే ఆలోచనలకు పదును పెట్టారు. గాజుల కాసీమ్ సాహెబ్ ఎకరాల స్థలంలో గడచిన 18 ఏళ్ళలో పలువురు చేతులు మారడంతో వారందరిపై పోలీసుశాఖ దృష్టి పెట్టిన నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.



ACQUISITION & TRANSFERR OF IMMOVABLE PROPERTY RULES 1967

FORM-I(D)

Transfer by Gift settlement for Rs. 3,36,000/-.

This deed of gift the settlement made this 13 day of june two thousand seven by Sri. B. Sivananda Prasad S/o B. Sankarappa aged about:54 years:resident of d.no: 3/326:Nandyal town:Nandyal mandal:kurnool district

2.Minumula Kari Sudhakarbabu s/o Sowramma aged about 56 years : Resident of 24th ward, Plot No: 305: S.B.S colony, Nandyal Town.

3.Minumula Kari Chandra w/o sudhakar babu aged about 47 years : Resident of 24th ward, Plot no: 305: S.B.S colony, Nandyal Town.

4.B.v.r.Sandhya Prasad w/o B.v.r.presad aged about 48 years :

5.Poojari Ravindranaik s/o Lakshmiram naik : aged about 55 years: Resident of Vishnu Residency: Flat no: 505 A-block: Gandhinagar, Hyderabad.

called "the donors" which expression shall where the context admits include, his heirs executors administrator and legal representatives of the one part infavour of the Municipal Council of Nandyal Municipality constituted under the Andhra Pradesh Municipalities Act 1965 (Act 60f 1965) represented by Sri S. Ravindra Babu, S/o. S. Jaya Rao aged 34 years present Municipal Commissioner, Nandyal Municipality (hereinafter called the 'Donee') which expression shall where the context admits includes its successors and assigns of the other part.

Whereas the donor is well and sufficiently entitled free from encumbrances to the piece or parcel of land and premises hereinafter described and intended to be hereby granted, conveyed and assigned for the purpose of laying Road for the use of public at large.

And whereas the donor has agreed to transfer the said piece or parcel of land and premises to the done as a gift (settlement) subject to payment by the donee of all existing and future taxes, charges, assessments and ground rent in respect of the same and the donee has agreed to accept the same subject to such conditions.

And whereas the said piece or parcel of land and premises is of the value of Rs. 11,98,000/- for the purpose of stamp duty and registration fees.

మున్సిపాలిటికి దానం చేసిన రిజిస్ట్రేషన్ పత్రం

జిల్లా కేంద్రంలో భూ ప్రకంపనలో సూత్రదారులు, పాత్రదారులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. 1982లో మొదలైన అక్రమ రిజిస్ట్రేషన్ ఆ తర్వాత అనేక మలుపులు తిరుగుతూ సెంట్ల ప్రకారం పలువురు అక్రమార్కులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఆయా అక్రమార్కులు చిక్కుడు దొరకదు అన్న చందంగా తాము అక్రమంగా పొందిన స్థలాలను ఇతరులకు అమ్మేసి సొమ్ము చేసుకున్నారు. భూ ప్రకంపన విషయం తెలియని కొందరు సెంట్ల రూపంలో ఆ స్థలాలను కొనుగోలు చేసిన వారు ఒకరు ఇద్దరు కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఎకరా పొలంలో అధికార ప్రతిపక్ష పార్టీలోని కొందరు ప్రముఖులు ఉండటంతో రెండు పార్టీలను ఒక కుదుపు కుదిపేస్తుంది. రూ. కోట్ల విలువైన స్థలం కావడంతో అక్రమార్కులు తక్కువ ధరను చెల్లించి కొనుగోలు చేశారు. ఓర్వకల్లుకు చెందిన పొట్టి అయ్యన్నను తెర ముందు పెట్టి తెర వెనుక కొందరు భూ మాయజాల కథను రచించి అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆజ్యం పోశారు. 2007లో అప్పటి అధికార పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకుల పాత్రలు బయటకు వచ్చాయి. ఒకరిద్దరు ఆ పొలం కోసం పోరాడుతున్న వారసులతో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. సూర్య దినపత్రికలో వరుస కథనాలు జిల్లా కేంద్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. నంద్యాల మున్సిపాలిటి దానం క్రింద పొందిన 0.42 సెంట్లలో అసలు 2007లో ఎవరూ రిజిస్ట్రేషన్ చేశారు. రిజిస్ట్రేషన్ చేసిన వారికి ఆ స్థలంపై ఎంత వరకు హక్కు ఉందన్న సమాచారాన్ని తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇందుకు సంబంధించి అప్పట్లో ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను సేకరించారు. ఆ స్థలాలను రిజిస్ట్రేషన్ చేసిన వారికి అందులో ఎంత వరకు హక్కుదారులు అన్న కోణంలో రిజిస్ట్రేషన్ పత్రాలను సేకరిస్తున్నారు. 2007లో అప్పటి మున్సిపల్ అధికారులు హక్కుదారులను కాకుండా కొందరు అక్రమార్కుల నుంచి ఎలా దానం క్రింద స్వీకరించారన్న చర్చ జరుగుతుంది. అప్పట్లో మున్సిపల్ అధికారులపై ఎవరు ఒత్తిడి తీసుకొని వచ్చారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా వారసులు కానీ వారసులు ఆ స్థలంపై హక్కును పొందడంలో భాగంగా మున్సిపాలిటికి కొందరు అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. 428-5లో 0.21 సెంట్లు, 428-6లో 0.79 సెంట్లు ఇప్పటికి గాజుల కాసీమ్ సాహెబ్ పేరు మీదనే ఈసి కనిపిస్తుంది. 428-6 ఎలాంటి సబ్ డివిజన్లు జరుగకపోయినా 428-6ఏ, 6బి క్రింద పొందు పరచి ఆ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వాస్తవానికి 428-5 పూర్తి విస్తీర్ణం 0.75 సెంట్లు కాగా అందులో కస్తూరి బాయి 0.54 సెంట్లు సక్రమ మార్గాన్నే పొందారు. ఆ తర్వాత మిగిలిన 0.21 సెంట్లను అక్రమంగా పొందేందుకు వ్యూహ రచనకు ఆజ్యం పడింది. ఇప్పటికే ముగ్గురు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకునేందుకు సిద్ధం కావడంతో మిగిలిన అక్రమార్కుల వ్యూహం ఏమిటన్న దానిపై చర్చ సాగుతుంది.

## పచ్చదనానిన కాపాడండి.. మొక్కలు నాటండి

(మొదటిపేజీ తరువాయి..)



గోస్పాడు మండల పరిషత్‌లో స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

పట్టణ వాసులు చెత్తను రోడ్లపై పారేస్తున్నారని ఆ విధానం ఆగేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించే వారిపై మున్సిపల్ అధికారులు అపరాధ రుసుములు విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో ముందంజలో నిలవాలని ఈ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ నంద్యాలను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 529 ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలు తమవంతు బాధ్యతగా ఇంటి ముందు లేదా వెనుక భాగంలో మూడు అడుగుల పొడవు, వెడల్పుతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 17 ఎకరాల డంపింగ్ యార్డ్ ఉండగ ఇందులో ముందు భాగంలోని ఆరు ఎకరాలలో 500మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19వేల కుక్కలు, నంద్యాల పట్టణంలో దాదాపు 2వేల వీధి కుక్కలు ఉన్నాయని వీటివల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సంతానోత్పత్తిని నియంత్రించే దుకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పట్టణ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి కలిసి పారిశుధ్య కార్మికులు శాలువాలతో సన్మానించారు.

**గోస్పాడు మండల పరిషత్ కార్యాలయంలో :** నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి కుటుంబ స్వచ్ఛత పట్ల చైతన్యంతో ముందుకు వస్తే రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడం సాధ్యమన్నారు. శుభ్రత కేవలం ప్రభుత్వ పథకం కాదని ఇది ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్యమమని స్పష్టం చేశారు. చిన్నచర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు స్వచ్ఛపై ప్రమాణం చేశారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు.

## ఉల్లి రైతులకు ఊరట

(మొదటిపేజీ తరువాయి..)

మార్కెట్ యార్డ్ లో అమ్ముడుపోని ఉల్లిని రైతులు తీసుకువెళ్లి ఎక్కడైనా అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు లేదా వరదలు వస్తే విపత్తు సాయంగా హెక్టార్ కు రూ. 25 వేలు మాత్రమే మంజూరు చేయడం జరిగేదని, కానీ ప్రస్తుతం ఉల్లి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు రెట్టింపు మొత్తంతో హెక్టార్ కు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. సోమవారం నుండి మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయవిక్రయాలు (ట్రేడర్స్ ద్వారా జరుగుతాయని, సిస్టం అమలులో ఉందని, అలాగే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించడం జరిగిందని, రైతులు ఈ విషయాన్ని గమనించి, మార్కెట్ యార్డ్ కు ఉల్లి తీసుకురావద్దని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఉల్లి రైతులకు బాబు అండ

(మొదటిపేజీ తరువాయి..)

ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏదాడికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరఫున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుడు



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లక్ష్మినగరం గ్రామానికి చెందిన కురువ రామసుబ్బయ్య కుమారుడు ఆనంద్ శనివారం సాయంత్రం 6:00 గంటల సమయంలో ఇంట్లో ఉన్న పురుగు మందును త్రాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా, దీనిని గమనించిన ఆనంద్ సోదరుడు అశోక్ హుటాహుటిన వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆనంద్ ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం. పురుగుల మందు ఎందుకు త్రాగాడో తెలియాల్సి ఉంది.

# రైతులకు ఇచ్చిన ప్రతి హామీని టిడిపి నెరవేరుస్తుంది



**గూడూరు మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు సురేష్ పేర్కొన్నారు. కె నాగలాపురంలో శనివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనమై ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది అన్నారు. ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50 వేల రూపాయలను పరిహారంగా అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం జరిగిం దన్నారు.. ఈ నిర్ణయం వలన ప్రభుత్వంపై 100 కోట్లకు పైగా భారం పడుతుందని రైతుల సంక్షేమం కోసం వెనకడుగు వేయ కూడదని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి నిర్ణయం తీసుకున్నాన్నారు. కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాలలో ఉల్లి పంట సాగు చేశారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24218 మంది రైతులు లబ్ధి పొందుతున్నా రన్నారు. ఉల్లి రైతుల కన్నీరు తుడిచిన చంద్రన్నను అభినందించాల్సింది పోయి ఫేక్ ప్రచారం, ఫేక్ రాజకీయాలు చేస్తున్న వైసీపీ పార్టీకి రాబోయే రోజుల్లోపుట్టగతులు ఉండవన్నారు.. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నాగ సుంకన్న, తిరుపాలు, యుగం ధర్,వసంత కుమార్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని అటువంటి వారిని ఆదరించాలని పెద్దకడుబూరు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ కెజియా. కల్లుకుంట గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఇస్మయేలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో టి.బి.ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ,క్షయవ్యాధి గ్రాస్తుల ను ఆధరించాలని, వారిపట్ల వివక్ష మరియు చిన్న చూపు తగదని వారితో స్నేహ సంబంధాన్ని కొనసాగించాలని,క్షయవ్యాధికి వ్యతిరేకమైన స్నేహితులు మారడం ద్వారా టి.బి. వ్యాధిని అంతం చేయడం మనవంతు పాత్రతో పాటు డాక్టర్ సలహాతో టి. బి. వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరు 6 నెలలు క్రమం తప్పకుండా మందులు వాడినట్లైయితే ఖచ్చితంగా వ్యాధినయంఅవుతుందన్నారు అలాగే ప్రధాన మంత్రి క్షయవ్యాధి సోకిన యోజన పథకం క్రింద నెలకు ప్రతి పేషెంట్ కురూ 1000 వెయ్యి రూపాయలు వారి యొక్క వ్యక్తిగత ఖాతా లలో జమచే యయడం జరుగుతుందని పేర్కొ న్నారు. మనకు ఉన్న సేవలను ప్రజలందరూ ఉపయోగింసుకువాలని తెలి పారు. టి.బి. వ్యాధి ఉన్నకొంతమం దిని మనం దత్తత తీసుకొని వారికీ 6 నెలలు పాటు పోషాకాహారం మానవతా దృక్పధంతో సహాయం చేయాలనీ వారుతెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సి హెచ్ ఓ ఆది నారాయణ, సూపర్వైజర్ కిషోర్, భాస్కర్ , ఎం.ఎల్.హెచ్ పి భాగ్యలక్ష్మి మరియు హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 7న ఫ్యాప్టో ధర్నా విజయవంతం చేయండి




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** అక్టోబరు 7న విజయవాడలో జరిగే ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో ఇంచార్జ్ కాకి ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లాలోని దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంతవరకు పరిష్కారం కాని సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబరు 7వ తేదీన ఫ్యాప్టో రాష్ట్ర స్థాయిలో విజయవాడలో ధర్నాకు పిలుపునిచ్చింది. జిల్లాలోని ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొనాలని కోరారు. యూటియు లక్ష్మయ్య, రాజు, ఎస్టియు శ్రీధర్, మల్లికార్జున, డిటిఎఫ్ ఇమ్మాన్యులు, ఆప్టా నుండి బసన్న తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర పాఠశాలలో దసరా ఉత్సవం




వివిధ వేషాధారణలో విద్యార్థులు

**కల్లూరు, మేజర్ న్యూస్ :** కల్లూరులో అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర పాఠశాలలో విజయదశమి పర్వదినాన్ని వివిధ పూలు, రంగురంగులతో అలంకరించి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి పుల్లయ్య, అకాడమిక్ అడ్వైజర్ డా.మమతా మోహన్, వైస్ చైర్మన్ జి వంశీధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి పుల్లయ్య మాట్లాడుతూ మన పండుగలు మన ప్రాచీన సాంప్రదాయాలను గుర్తు చేస్తాయన్నారు. దసరా ఉత్సవం మనలోని చెడు అలవాట్లను తొలగించి, సత్ప్రవర్తనకు మార్గం చూపే విజయాల దశమి మన విజయదశమి అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సమన్వయకర్తలు సౌమ్య, జ్యోతిర్మయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలు పోషకాలు ఉన్న ఆహారాన్ని తినాలి




**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** గర్భిణీ మహిళలు గర్భందాల్చిన సమయంలో పోషకాలు కలిగిన ఆహారాన్ని తినాలని, అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 1వ సచివాలయ పరిధిలోని 6వ అంగన్‌వాడి కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పురుషుల భాగస్వామ్యం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రుల ఆధ్వర్యంలో చిన్నపిల్లలకి, బాలింతలకు, గర్భవతులకు పోషకాహారం ఎప్పుడు, ఎంత మోతాదు ఉపయోగించుకోవాలో, గర్భవతులు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువ తీసుకోవడం వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పోషణ విలువలు తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయడమైనది. గర్భం దాల్చిన సమయం నుండి కాన్పు అయ్యేంతవరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, చంటి బిడ్డలకు పుట్టిన వెంటనే టీకాలు వేయించడం, వారికి కావాల్సిన ఇమ్యూనిటీ ప్రోటీన్లు తల్లిపాలలో ఎక్కువగా ఉంటాయని, కావున పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాపించాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ వరలక్ష్మి, ఏఎన్ఎంలు కుసుమ, ప్రియ, మహిళా పోలీసు సెమినాబేగం, ఆశావర్కర్లు అలివేలమ్మ, హెల్పర్, తల్లిదండ్రులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రపరచుకోవాలని చాగలమర్రి మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య ( డిబిసిడబ్ల్యుఓ ) ఆధ్వర్యంలో ప్రతి మాసంలో మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని ముత్యాలపాడు గ్రామపంచాయతీ నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మొదటగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞచేయించి తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించి పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన చేయడమైనది తదుపరి సచివాలయ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ విజయకుమార్, మండల్ ఇంజనీర్ కొండారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జగ్గయ్య, వెటర్నరీ డాక్టర్ సాయిబాబా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ హుస్సేన్ రెడ్డి, ముత్యాలపాడు గ్రామ నాయకులు, లక్ష్మి రెడ్డి, రమణారెడ్డి, మస్తాన్ వలి, గోపాల్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాజేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లారీ అసోసియేషన్ పై వైకాపా ఆరోపణలు అవాస్తవం



సమావేశంలో మాట్లాడుతున్న లారీ అసోసియేషన్ సభ్యులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** లారీ అసోసియేషన్ పై వైకాపా నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని లారీ అసోసియేషన్ సభ్యులు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు తప్పు అని ఇక్కడ ఎవరూ ఎక్కువ డబ్బులు వసూలు చేయడం లేదని, లారీ అసోసియేషన్ కి పార్టీలకు, రైతులకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఎంతైతే వసూలు చేసారో అంతకంటే తక్కువనే వసూలు చేస్తున్నామని దీనివలన రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగదని ఇది కేవలం లారీ అసోసియేషన్ మెయింటెనెన్స్ కు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని దీనికి రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదని దయచేసి దీనిపై బురదజల్లే రాజకీయాలు చేయొద్దని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రీన్ టాక్స్ కింద 20 వేల రూపాయలు తీసుకోవడం జరిగిందని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడు వేలకు తగ్గించడం చాలా సంతోషమని, లారీ అసోసియేషన్ తరపున సీఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని లారీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## ఆర్టీసీ బస్సులను తనిఖీ చేసిన చెకింగ్ అధికారులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో పరిధిలో నడిచే పలు బస్సు సర్వీసులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెకింగ్ స్క్వాడ్ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రావడంతో అహోబిలం బస్సు సర్వీసులో మహిళా ప్రయాణికుల ఆధార్ కార్డులను మార్గమధ్యంలో చెకింగ్ అధికారులు బస్సును ఆపి తనిఖీ చేశారు. జిల్లా రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు.

## రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు : తహసిల్దార్ పద్మావతమ్మ.



**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దారు పద్మావతమ్మ తెలిపారు. మండలం పరిది లోని రామాపురం ,నారాయణపురం గ్రామంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండలంలోని రామాపురం జి.లింగాపురం నారాయణపురం ఏ.కోడూరు గ్రామాలలో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ప్రతీ ఒక్క రైతుకు యూరియా బస్తాలు పంపిణీ కి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.రైతులు ఒక్కసారిగా మీదపడి గొడవలు జరగకుండా నూతనంగా స్లాట్ పద్దతిని తీసుకొని వచ్చామని అన్నారు. గ్రూపులుగా విభజన చేసి గంటకు 10 మంది లెక్క రైతులను విభజన చేసి టోకెన్ సిస్టమ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.టోకెన్లు ఇచ్చిన వారికి టైమ్ స్లాట్ ప్రకారం యూరియా అందించడం జరుగుతుందని అన్నారు. అవసరం మేరకు యూరియా పంపిణీ చేస్తామని రైతులు అధైర్య పడవద్దని వారు కోరారు. అనంతరం రామాపురం పంచాయతీ కార్యాలయం నందు రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వీఆర్వోలు మౌలాలి ఈశ్వర్ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, చక్రధర్ రెడ్డి ఎంపీఈవో నాయక్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయురాలు బండి భాగ్యమ్మ ..!

- నీతి నిజాయితీకి చిరునామా బండి భాగ్యమ్మ.. మాండ్ర
- బండి భాగ్యమ్మ మంచితనానికి మారుపేరు.. గిత్త
- బండి జయరాజు కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



**పగిద్యాల మేజర్ న్యూస్ :** నీతి నిజాయితీకి చిరునామా, మంచిత నానికి మారుపేరు బండి భాగ్యమ్మ అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ బండి రవణమ్మ ,2019 టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి జయరాజు కుటుంబాన్ని తెదేపా నాయకులు పరామర్శించారు. బండి భాగ్యమ్మ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్య , మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద రెడ్డి లు నివాళులు అర్పించారు. 2019,2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరగట్టు బన్నీ ఉత్సవాలను ప్రశాతం వాతవరణంలో నిర్వహించాలి

**– ఉత్సవాల ఏర్పాట్లుకు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సమీక్ష**



దేవరగట్టులో పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి విజయదశమి బన్నీ ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో నిర్వహించాలని భక్తులకు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సూచించారు. ఈ నెల 27వ తేది నుండి ప్రారంభం కానున్న దేవరగట్టు ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆయన ఆధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీసు,వైద్యా,విద్యుత్,ఆర్‌డబ్ల్యూఎస్,పంచాయితీరాజ్,రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు.గత ఏడాది భక్తులు ఎక్కువ శాతం గాయాలు కావడం జరిగినా అదృష్టవశాతంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు.ఈ సారీ ఎట్టి పరిస్థితిలో ప్రాణ నష్టం జరగకుండా గాయాల శాతం కూడా తగ్గేలా చర్యలు తీసుకోవాలని వైద్యాశాఖాధికారులు వైద్యాశిబిరాలను ఏర్పాట్లు చేసి అత్యవసరాలకు ఆంబులైన్స్‌లను సిద్దంగా ఉంచాలన్నారు.భక్తులు రాకపోకాలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోలని పోలీసు బంధోబస్తును పటిష్ఠంగా నిర్వహించాలన్నారు.భక్తులకు తాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నారు.విద్యుత్ అంతాయం కలగకుండా చూడాలని చెప్పారు.అనంతరం కొత్తపేట మార్గంను తనిఖీ చేశారు.నెరణికి ,నెరణికితాండ,కొత్తపేట గ్రామాస్తులు కలిసి కట్టుగా ఐక్యతతో ఉత్సవాలను ప్రశాతంగా జరిగేందుకు సహకరించాలన్నారు .సమా వేశంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ నిజాముద్దీన్,ఎంపిడిఒ విజయలలిత, ఆర్‌డబ్ల్యు ఎస్ డిఈ మల్లికార్జునయ్య,ఏఈ రాంనీలా,పిఆర్‌జేఈ యమునప్ప, విద్యుత్ ఏఈ ఓబుళమ్మ,.వైద్యాధికారులు న్యూటన్, బిమ దుమాధవి, విఆర్ఒలు ధామోధర్,నాగరాజు,గ్రామ కార్యదర్శి సఫీ, కమిటి సభ్యులు మల్లికార్జున,నర్సానాయక్,మల్లయ్య ప్రజలు పాల్గొన్నారు.

# హొళగుంద,ఢణాపురం రోడ్డును మరమ్మత్తు చేయించాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే




**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళ గుంద,ఢణాపురం ఆర్ అండ్‌బి రోడ్డును వెంటనే మరమ్మ త్తులు చెయించాలని కర్నూల్ జిల్లా కొత్త కలెక్టర్ ఎ.సిరిని ఆలూరు ఎమ్మెల్యే బుసిన విరుపాక్షి కోరా రు.శని వారం ఆయన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బోకేను ఇచ్చి అభినందలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు రోడ్డు దుస్థితి గురించి వివరించారు.ఆదేవిధంగా ఆలూరు,కమ్మరచేడు ప్రభుత్వ ఆస్పత్రుల గురించి చెప్పారు,హొళగుందలో నిరుపయోగంగా ఉన్న ఎస్సీ హాస్టల్‌ను పున్న ప్రారంభింవ్వాలన్నారు.ఆలూరు నుండి పెద్దహోత్తూరు రోడ్డు పూర్తీగా దెబ్బతిన్నదని వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు.ఆలూరు నియోజిక వర్గంలో ప్రజలు త్రాగు నీటికి పడుతున్న ఇబ్బందుల గురించి కలెక్టర్‌కు వివరించారు.ఆదేవిధంగా ఆయన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలిసి దేవరగట్టు విజయదశమి బన్నీ ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని కోరారు.

# కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలి




మాట్లాడుతున్న న్యాయవాదులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు హైకోర్టు ఏర్పాటు చేయాలని శనివారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆందోళన చేశారు. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. గుంటూరులో రాజధాని ఏర్పాటు చేశారు. కావున కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నామని సీనియర్ న్యాయవాదులు ఎంఆర్ కృష్ణ, చంద్రుడు, సువర్ణరెడ్డి, నరసింహులు, కృష్ణమూర్తి, రామాంజినేయుడు, ఖాద్రి, మహేష్, నాగరాజు, మద్దిలేటి, న్యాయవాదులు తెలిపారు.

# పెద్దటేకూరులో స్వచ్ఛాంధ్ర



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దటేకూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సిఈఓ సెట్కూరు, జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ కె వేణుగోపాల్, ఎంపిడిఓ జివిఎస్ రెడ్డిలు స్లోగన్లతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి నగేష్, పంచాయతీ కార్యదర్శి సంజీవరావులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులకు తడి, పొడి చెత్త, ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. అదేవిధంగా సచివాలయం, అంగన్‌వాడి సెంటర్‌లు తనిఖీ చేశారు.

# మట్కా భీటర్లు అరెస్టు

**– రూ. 38,450లు నగదు స్వాధీనం**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో మట్కార్ బీటర్లు అరెస్టు చేసినట్లు మాదవరం ఎస్.ఐ విజయ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఎస్.ఐ తెలిపిన వివరాల మేరకు రచ్చుమర్రి గ్రామానికి చెందిన పింజారి నవాబ్, బోయ మజ్జిగరన్న, బోయ నర్సిరెడ్డిలు మట్కా రాస్తుండగా, సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి రూ.38,450లు నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నింధితులను అరెస్టు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# వృత్తి విద్యలో భాగమే పరిశ్రమల సందర్శన




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ నవీన యుగంలో వృత్తి విద్యను అభ్యసించే విద్యార్థులకు పరిశ్రమల సందర్శన ఎంతో అవసరం అని ఎన్ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పివీఎస్ ప్రసాదరెడ్డి అన్నారు.. పాఠశాలలో వృత్తి విద్యా శిక్షకులు మౌనిక,సువర్ణ ఆధ్వర్యంలో 9,10 తరగతి విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిటింగ్ లో భాగంగా విద్యార్థులు శనివారం ఆర్ జి ఎం కళాశాల సమీపంలోని ఎస్బిఐ బ్యాంకు బ్యాంక్ మరియు జిఎం పాలిటెక్నిక్ అగ్రికల్చర్ కళాశాల ను సందర్శించారు. బ్యాంక్ మేనేజర్ విద్యార్థులకు బ్యాంకులు ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలుగురించి వివరించారు. జి యం అగ్రికల్చర్ కళాశాల అధ్యాపకులు వ్యవసాయ డిప్లొమా కోర్సులు చదవడం వలన ఉపాధి అవకాశాలుగురించి వివరించారు ఈ సందర్శనలో తాము అమూల్యమైన సంగతులను నేర్చుకున్నామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ రెండు సందర్శనలు విద్యార్థుల్లో కొత్త జ్ఞానం ప్రేరణ భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టతను కలిగించాయని వృత్తి విద్యా శిక్షకులు మౌనిక,సువర్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జి సి డి ఓ సువర్చల, జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ మద్దిలేటి పాల్గొన్నారు.

# బిజెపి సేవ పక్షోస్తవ కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరం

**శిబిరాన్ని ప్రారంభించిన నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రుద్రవరం మండల కేంద్రంలో బిజెపి సేవపక్షోస్తవ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ 25 సంవత్సరాలు ఇలాగే కొనసాగితే భారతదేశం ప్రపంచంలో అగ్రగ్రామిక నిలుస్తుంది అన్నారు. అనంతరం ఆయన నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆవరణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ శుభ్రత చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్మణ్ అన్నారు. ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులకు పేరుతో మొక్కలు నాటాలన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ కన్వీనర్ అసుపల్లె మధుప్రియ రెడ్డి, రుద్రవరం మండలం బిజెపి అధ్యక్షులు బాలమదిరాజు, నరేష్ బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు

# శాలివాహన అభ్యున్నతికి కృషి చేస్తా....

**శాలివాహన కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్**



ప్రమాణ స్వీకారం చేస్తున్న కుమ్మరి సుధాకర్

**డోన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని శాలివాహన (కుమ్మరి)ల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ శాలివాహన కుమ్మరి సంక్షేమ, అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్ అన్నారు. శుక్రవారం విజయవాడలోని గొల్లపూడి బీసిభవన్ నందు శాలివాహన కార్పోరేషన్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లల ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని జెఎండిలు భీమ్‌శంకర్, ఉమాదేవిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి సుధాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కుమ్మరి సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన మొదటి సర్వసభ్య సమావేశంలో శాలివాహన కుమ్మరుల సమస్యలపై చర్చించడం జరిగింది.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన చంద్రశేఖర్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని ఎల్ఎం కాంపౌండ్‌కు చెందిన చంద్రశేఖర్ అలియాస్ శేఖర్ (50) అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు చంద్రశేఖర్ అనే వ్యక్తి కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయడంతో పాటు అప్పు చేసి ట్రాక్టర్ కొన్నాడు. వ్యవసాయం చేసేందుకు అప్పు మీద పడటంతో పాటు ట్రాక్టర్ అప్పు కూడా జత కావడంతో ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నాటిన మొక్కలను కాపాడటంలో ప్రజల సహకారం కీలకం



మొక్కను నాటుతున్న అధికారులు

**6వేల మొక్కలతో 'గ్రీన్ సిటీ' నిర్మాణానికి పునాది :- కమీషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నాటిన మొక్కలను కాపాడడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. స్వరాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగం గా శనివారం హరితాంధ్ర అంశంపై పెద్దపాడు రహదారిలో కమీషనర్, అధికారులు కలిసిమొక్కలు నాటారు. అలాగే స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా డివైడర్లపై మొక్కలు నాటారు. నగరపాలక కార్యాలయంలో సంకల్ బాగ్ వద్ద కమీషనర్ ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. గత మూడు మాసాలుగా 12వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. అలాగే శనివారం రోజున 6వేల మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించేలా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ ఏడాది 30వేల మొక్కలు నాటాలని సంకల్పించా మన్నారు. నగరంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాలు ఆడంబరంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ల చేతుల మీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమాలు జరిగాయని ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో పచ్చధనం సకల్పం వెల్లువెత్తిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వరరెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, కృష్ణలత, ఏఈ జనార్ధన్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ.. కోకోనట్ షెడ్డర్ రక్షణ

**- మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి**



కోకనట్ షెడ్డర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు.. .పరిశుభ్రతను కాపాడేందుకు వాడిపడేసిన కోకోనట్‌ను వృధా కాకుండా వాటిని ఉపయోగపడేలా చేసేందుకు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నామని అందుకు కోకోనట్ షెడ్డర్ యంత్రాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారిలు తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా కోకోనట్ షెడ్డర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి, కలెక్టర్‌లు మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా వాడిన కొబ్బరి బోండాలను పారిశుధ్య కార్మికుల ద్వారా సేకరించి కోకోనట్ షడ్డర్ ద్వారా వాటిని చిన్న ముక్కలుగా చేసి ఎరువుగా తయారు చేయవచ్చన్నారు. ఈవిధానం ద్వారా చెత్తాచెదారం తగ్గించడమే కాకుండా వ్యవసాయం, ఉద్యానవనాలకు అవసరమైన సేంద్రియ ఎరువును సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. పట్టణంలో ఉత్పత్తి అయ్యే ఉపయోగించిన కొబ్బరి బోండాలను ఇంతవరకు ఎత్తగా పారేయడం వల్ల డ్రైనేజీలు మూసుకునిపోవడం పరిశుభ్రత సమస్యలు తలెత్తుతున్నాయని ఇకపై ఈ యంత్రం సహాయంతో వాటిని ఉపయోగకరండా మలుచుకోవచ్చని తెలిపారు.

# ప్రభుత్వ ఉల్లి రైతులను మోసం చేస్తుంది

**- వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్ రెడ్డి**



మాట్లాడుతున్న ఎస్వి మోహన్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఉల్లి రైతులను అసెంబ్లీ సాక్షిగా మోసం చేస్తుందని వైకాపా మాజీ ఎమ్మెల్యే, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని వైకాపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రెండున్నర ఎకరాలకు రూ. 50 వేలు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతులపై కుట్రలు చేస్తున్నారని, రైతులకు హెక్టారుకు రూ. 50వేలు ఇస్తున్నామంటూ తమకు అనుకూలమైన పత్రికల్లో వార్తలను రాయించుకుంటూనే మరోవైపు అవే పత్రికల్లో విపత్తు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయంటూ ఉల్లి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఉల్లికి ఎలాంటి విపత్తు రాలేద, కూటమి ప్రభుత్వం ఉల్లికి గిట్టుబాటు ధర లేదని గిట్టుబాటు ధర కల్పించాలని లేకపోతే మరిన్ని ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు ఎకరానికి రూ. 1లక్ష50వేలు ఖర్చు అవుతుంటే కూటమి ప్రభుత్వం రూ. 50వేలతో రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించకుండా కేవలం హెక్టారుకు రూ. 50వూలే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. మరోవైపు కర్నూలు యార్డుకు ఉల్లి పోటెత్తిందని, ఉల్లికి కేవలం రూ. 2నుండి రూ. 5లకు కొనుగోలు చేయడం బాధాకరమన్నారు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు న్యాయయం చేయాలని డిమాండ్ చేశారు.

# ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

**- రూ.5 లక్షల విలువచేసే 4 వాహనాలు స్వాధీనం**

**- గత జూన్ 18న రూ.35 లక్షల విలువ చేసే 40 వాహనాల దొంగను అరెస్టు చేసిన గోనెగండ్ల పోలీసులు**



ద్విచక్రవాహనాల దొంగను అరెస్టు చూపులున్న పోలీసులు

గోనెగండ్ల, **మేజర్‌న్యూస్ :** గత కొంత కాలంగా పోలీసులుకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ద్విచక్ర వాహనాల దొంగను ఎట్టికేలకు గోనెగండ్ల పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఆ ద్విచక్రవాహనాల దొంగ దగ్గర నుంచి రూ. 5 లక్షల విలువ చేసే 4 ద్విచక్రవాహనాలను శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు విషయం గురించి గోనెగండ్ల సీఐ విజయబాస్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెళగల్ మండలం పోలుకల్లు గ్రామానికి చెందిన ఉప్పరి వీరేశ్ పేద కుటుంబానికి చెందిన వాడు జేసీబీ డ్రైవర్ గా పనిచేస్తు జీవనం సాగించడమే గాక పని లేని సమయంలో కూలీపని చేస్తు జీవనం సాగించే వాడు. అయితే విలాసాలకు, మద్యం, జూదము, ఇతర దుర్వేశనాలకు ఉప్పరివీరేశ్ ఆటుపాటుపడ్డాడు. జేసీపీ డ్రైవర్ పని వల్ల మరియూ కూలీ పనుల ద్వార వచ్చే సొమ్ము తన విలాసాలకు ఎంత మాత్రం సరిపోయేది కాదు. దీంతో సులువుగా డబ్బు సంపాధించి తాను విలాసంగా జీవనం సాగిం చాలనుకున్నాడు. ఈ కారణంగా మొదట్లో చిన్న చిన్న దొంగతనాలకు అలువాటు పడ్డాడు. అవికూడా తన కోర్కెలు తీర్చలేదు. సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుక ఉన్నాడు. ద్విచక్రవాహనాలను దొంగలించి అమ్మకాలు జరపడం చాల సులువని గ్రహించి ద్విచక్రవాహనాలను దొంగలించడం తక్కువ ధరకు అమ్మకాలు చేయడం మొదలు పెట్టాడు. పథకం వేశాడు. దీంతో గత కొంత కాలంగా బస్టాండ్, దేవాలయాలు, ఇండ్లముందు. హెూటళ్ల ముందు నిలిపిన ద్విచక్రవాహనాలను దొంగతనం చేయడం మొదలు పెట్టాడు. గత కొంత కాలంగా ద్విచక్రవాహనాలు దొంగతనం జరు ంచటం అలాగే 6-5-25న గొల మధుశేఖర్, 26-9-2024న చంద్రశేఖర్ గోనెగండ్ల పోలీస్టేషన్లో తమ ద్విచ క్రవాహనాలు చింతాలాముని నల్లారెడ్డి స్వామివారి దేవాలయం దగ్గర ఉంచగా గుర్తు తెలియన వ్యక్తులు తమ వాహనాలను దొంగలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు యంత్రాంగం ఎవరు ద్విచక్రవాహేనల దొంగతనంకు పాల్పడుతున్నారు. దొంగను పట్టుకునేందుకు గాను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ తన బృందంతో విచారణ చేపట్టాడు. అసలు దొంగ బెళగల్ మండలం పోలుకల్లు గ్రామానికి చెందిన ఉప్పరి వీరేశ్ గా గుర్తించారు. దీంతో కొన్ని రోజులుగా పోలీసులు దేగకన్నువేసి అనుసరించారు. శనివారం పథకం ప్రకారం మాటు వేసి గాజులదిన్నె క్రాస్ రోడ్డు దగ్గర రూ. 5 లక్షల విలువ చేసే 4 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. అనంతరం ద్విచక్రవాహేనాల దొంగను పట్టుకొని వాహనాలను రికవరీ చేయడమే గాక దొంగను పట్టుకొనుటలో చాకచక్యం చూపిన సీఐ విజయభాస్కర్, సిబ్బంది దేవరాజు, ఎన్టీ కుమార్, కార్తీక్, మద్దిలేటి, కృష్ణనాయక్, మహేంద్ర, డీఎస్పీ భార్గవి అభినందించారు. గత జూన్ 18న గోనెగండ్ల పోలీసులు రూ.35 లక్షల విలువ చేసే 40 ద్విచక్రవాహనాలను పెద్దమరివీడు గ్రామంలో వాహనాల దొంగ ఇంట్లో స్వాధీనం చేసుకొని దొంగను పట్టుకొని అరెస్టు చేసిన సంఘటన ను ప్రజలు మరువకు ముందే మరో ద్విచక్రవాహనాల దొంగను పోలీసులు పట్టుకున్నారు.

# ఎల్ఎల్‌సి కాలువకు గండి

- **20రోజులు కావుస్తున్నా పట్టించుకోని అధికారులు**
- **కన్నెత్తి చూడని ఎల్ఎల్‌సి అధికారులు**
- **వృధా అవుతున్న కాలువ నీరు**



ఎల్ఎల్‌సి కాలువకు గండిపడి వృధాగా పోతున్న నీరు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోల్‌మాన్‌పేట గ్రామ సమీపంలో ఎల్ఎల్‌సి కాలువకు పెద్దెత్తున గండిపడింది. దీనితో పెద్దెత్తున సాగునీరు వంకల్లోకి వెళ్ళి పోతున్నాయి. దాదాపుగా 20రోజులు కావస్తున్నా.. ఎల్ఎల్‌సి అధికారులు కనీసం పరిశీలించిన పాపాన లేదని రైతులు కిందిగేరి అంజినయ్య, ఉప్పర భీరప్పతోపాటు మరోకొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. వర్షంపడే సమయంలో వంకనీరు కాలువలోకి పెద్దెత్తున చేరడంతో ఉప్పర బీరప్ప పొలందగ్గర పెద్దెత్తున కాలువకు గండిపడి నీరు వృధాగా పోతున్నాయి. అయితే ఆ సెక్షన్‌కు సంబంధించిన ఎల్ఎల్‌సి అధికారులు మాత్రం కన్నెత్తిచూసిన పాపానలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షం బాగా కురిసింది కాబట్టి కాలువనీళ్ళు రైతులకు అవసంలేకుండా పోయింది. అదే వర్షాలు పడకపోతే పరిస్థితి ఏమిటని అధికారుల నిర్లక్ష్యం వల్ల గండిపూడ్చడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ గండి పూడ్చాలని కోరుతున్నారు.

# జిఎస్టీ సవరించిన రేట్లపై వర్క్‌షాపు పై పీఠాధిపతి అనుగ్రహా సందేశం



అనుగ్రహం సందేశం ఇస్తున్న మఠం పీఠాధిపతి

మంత్రాలయం, మేజర్ న్యూస్ : జిఎస్టీ సవరించిన రేట్లపై గురు రాజంగనాలో వర్క్‌షాపులో శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు దివ్య అనుగ్రహా సందేశం ఇచ్చారు. శనివారం పీఠాధిపతి మాట్లాడుతూ, మఠానికి సవరించిన జిఎస్టీ రేటు చార్జీలు అమలు గురించి వివరించారు. మఠంలో అవసరమైన దశల అమలుపై తెలియజేశారు. పరిమళ పాఠశాల ఏఓ గౌతమాచార్య, ఆనంద తీర్థ, సుదేంద్ర తీర్థులు, సుదేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సస్పెన్షన్

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జగదీష్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సస్పెండ్ చేశారు. పోలీసులు సీజ్ చేసిన బైకలు విక్రయించిన కేసులో కానిస్టేబుల్ జగదీష్‌పై ఆరోపణలు రావడంతో ఎస్పీ చర్యలు తీసుకున్నట్లు సిఐ తబ్రెజ్ తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

# ఈ నెల 22 నుండి దేవీ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

**అవుకుమేజర్,న్యూస్:**

అవుకు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు మేడం ఆంజనేయులు, యువజన సంఘం అద్యక్షులు తాలేపల్లె నాగేంద్ర కుమార్, మహిళా మండలి అద్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం రాత్రి దేవీ శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు.

# దొర్నిపాడు ప్రాథమిక సహకార సంఘం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర



స్వచ్ఛాంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సొసైటీ ఛైర్మెన్ సిద్ధి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఎం.వి ప్రభాకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పచ్చదనం పెంచడానికి ప్రజలు విద్యార్థులు అధికారులు నాయకులు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. అనంతరం సొసైటీ ఛైర్మెన్ సిద్ధి సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ తగ్గింపు పునర్వినియోగంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం సిబ్బందిచే నేను నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తారని నావంతు కృషిగా స్వచ్ఛతా కార్యక్రమాలను శ్రమదానం కొరకు సమయం కేటాయిస్తానని అపరిశుభ్ర పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈరోజు నుండి నాతోటి వారికి కూడా ప్రకృతి పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను మరియు హరితాంధ్రప్రదేశ్‌పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు తనవంతు కృషి చేస్తానని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఎన్.వి ప్రభాకర్‌రావు, సొసైటీ ఛైర్మెన్ సిద్ధి సత్యనారాయణ, సొసైటీ సి.ఈ.ఒ ఎం.కె.ఎస్ బేగ్ సహకార సంఘం సిబ్బంది, చిన్నయ్య, నరసింహులు రైతులు పాల్గొన్నారు.

# పొలం ఆక్రమణకు గురైందని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** తాను సాగు చేస్తున్న భూమి ఆక్రమణకు గురైందని సద్దాం హుస్సేన్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం మండలంలోని కాల్వ గ్రామంలో చోటు చేసుకుంది. ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ సద్దాం తెలిపిన వివరాల మేరకు కాల్వ గ్రామంలోని సర్వేనెంబర్ 10 22లో 0.90సెంట్లు భూమిని గత 20సం॥లుగా సాగు చేసుకుంటున్నానని తన పొలానికి సంబంధించి నకిలీ పత్రాలతో ఆన్‌లైన్‌లో ఎర్రితుల సుల్తాన్ కుమారుడైన షేక్షావలి పేరును నమోదు చేసుకున్నాడని అలాగే



ఆత్మహత్యకు పాల్పడ్డ సద్దాం హుస్సేన్

18009ఏలో రెండు ఎకరాలు సాగులో ఉన్నందుకు ప్రభుత్వం డి పట్టా ఇచ్చిందని అందులో 60సెంట్లు మాత్రమే సాగులోకి వచ్చిందని మిగతా భూమిని ఎర్రితుల సుల్తాన్ తన పేరిట 7.44గతంలో ఉన్న పొందర అధికారులతో కలిసి ఆన్‌లైన్ నమోదు చేసుకున్నాడని సుల్తాన్ అతని కుమారులు షేక్షావలి వారి బంధువుల పేర్లతో మరికొన్ని సర్వేనెంబర్లు ఆన్‌లైన్ నమోదు చేస్తున్నారని ఈ విషయంపై పలుమార్లు అధికారులను అడిగినా సరైన సమాధానం చెప్పకపోగా స్పందించడం లేదని సుల్తాన్ బెదిరింపులకు గురి చేయడంతో భయాంభ్రాంతికి లోనై ఏం చేయాలో తెలియని స్థితిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నానని తెలిపారు. బాధితుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యే కోట్లను కలిసిన జర్నలిస్టు యూనియన్ నాయకులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ అక్రిడేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు శనివారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. యూనియన్ నూతన కమిటి ఎన్నుకున్న సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తోడ్పడుతుందని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మీడియా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ అక్రిడేషన్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఎన్‌టివి శేఖర్, గౌరవ సలహదారులు టీవి-9 రాజు, లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు సివిఆర్ సుధాకర్, కోశాధికారి ఏబిఎన్ కళ్యాణ్, సభ్యులు అంజి, సుధాకర్, వలిభాష, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి ప్రైమరీ స్కూల్ గుర్తింపు రద్దు

**:- డిఈఓ శామ్యూల్ పాల్**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** కీర్తి ప్రైమరీ పాఠశాల ఆవరణలో ఈ నెల 15న పాఠశాలకు లేటుగా వచ్చాడనే కారణంతో యుకేజీకి చెందిన విద్యార్థి రకీబ్ బాషను బయట నిలబెట్టిన నేపథ్యంలో పాఠశాల ప్రహరీ గోడ పడి మృతిచెందిన ఘటన విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కర్నూలు అర్బన్ మండల విద్యా శాఖ అధికారిని విచారణకు ఆదేశించారు. విచారణలో భాగంగా కావడి వీధిలో ఉన్న కీర్తి పాఠశాల నిబంధనలు పాటించలేదని స్పష్టంగా కనబడినట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలుస్తుంది. రూల్‌నెంబర్ 11ప్రకారం జీఓ ఎంఎస్‌నెంబర్ 1ని అనుసరించి 01-01-1994ప్రకారం ప్రైమరీ సెక్షన్ (1-5వ తరగతి)వరకు గుర్తింపును రద్దు చేస్తున్నట్లు డిఈఓ శామ్యూల్ పాల్ ప్రకటించారు. ప్రైమరీ పాఠశాలకు సంబంధించి గుర్తింపును ఈ నెల 18వ తేదీ నుండి వెంటనే ఉపసంహరించుకున్నట్లు ఆయన వివరించారు. ప్రైమరీ సెక్షన్‌కి సంబంధించి పాఠశాల విద్యార్థులు కర్నూలు అర్బన్ ఎంఈఓ ద్వారా సమీప పాఠశాలలో అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఏడురోజుల్లోగా కర్నూలు మండల అర్బన్ ఎంఈఓ పాఠశాలకు సంబంధించిన అడ్మిషన్ రిజిస్టర్‌లను, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్లను, ఇతర రికార్డులన్నీ హ్యాండ్ ఓవర్ చేసుకుని తమ వద్ద భద్రపరచుకోవాలని ఆదేశించారు.

# స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాక్‌థాన్ -2025 విజయవంతం



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్‌ఈ) విభాగం ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాక్‌థాన్-2025 విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా ఆధారిత పరిష్కారాలను రూపొందించే అవకాశాన్ని అందించడం, వాస్తవిక ప్రపంచ సమస్యలను అన్వేషించడం, సమాజానికి ఉపయోకరమైన అవిష్కరణలను తీసుకురావడం లక్ష్యంగా విద్యార్థులు రూపొందించుకోవాలని అన్నారు. సీఎస్ఈ విభాగం హెచ్ఓడి డాక్టర్ ఫరూక్ మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాక్‌థాన్ కేవలం ఒక పోటీ మాత్రమే కాకుండా విద్యార్థులు ప్రభావవంతమూన సాంకేతిక పరిష్కారాలను రూపొందించే వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ హ్యాక్‌థాన్‌లో మొత్తం 25 టీమ్‌లు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా పి భాస్కర్, కోఆర్డినేటర్‌గా ఎం షర్మిలాదేవిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఇ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# లబ్దిదారులకు క్లెయిమ్ మొత్తాలు పంపిణీ



**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** భీమా చేసుకున్న కుటుంబాలకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన (పిఎంజెజెబివై) కింద లబ్దిదారులకు క్లెయిమ్ మొత్తాల పంపిణీ చేసినట్లు ప్రాంతీయ అధికారి పి నరసింహరావు, బ్రాంచ్ మేనేజర్ బాల రంగన్నలు తెలిపారు. శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నన్నూరు బ్రాంచ్‌లో శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా పొందిన లక్ష్మీదేవి కుటుంబానికి రూ.2లక్షల చెక్కును అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపత్కాలంలో ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు ఆర్థిక భద్రతను అందించడంలో ఈ కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో కూడా మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. తమ క్లెయిమ్‌లను వేగంగా, దయాభావంతో పరిష్కరించినందుకు అధికారులు, బ్యాంకు సిబ్బందికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# 22నుండి ప్రభుత్వం ఉల్లి కొనుగోలు బంద్

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఉల్లి దిగుబడులను రూ.1200లు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కానీ ఈ నెల 22వ తేదీ నుండి రూ.1200మద్దతు ధర నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సమాయం అందిస్తుందన్నారు. ఈ సాయం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతుందన్నారు. సోమవారం నుండి మార్కెట్‌యార్డులో అమ్ముడుపోని ఉల్లిని రైతులు తీసుకెళ్లి

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**- తహశీల్దార్, ఎంపిడిఓ**



**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ నూర్జాహాన్‌లు పేర్కొన్నారు. శనివారం మంత్రాలయం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కలు నాటడం వలన పచ్చదనం పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ భక్తవత్సలం, ఐసిడిఎస్ అధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ సుమిత్ర, ఆపరేటర్ లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# చట్టప్రకారం ఔషద దుకాణాలు నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవు



**అవుకుమేజర్,న్యూస్ః** ఔషద దుకాణాల యజమానులు చట్టాన్ని ఉల్లంఘించి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ జయరాం స్థానిక ఔషద దుకాణాల యజమానులను హెచ్చరించారు. తమకు అవుకు మెడికల్ స్టోర్ పనితీరుపై అర్ధకటనాలతోపాటు పలువురు ఫిర్యాదులు చేయడం వల్ల తాము మరో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ హనుమన్న సిబ్బందితో కలిసి మెడికల్ షాపులపై మెరుపు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ తాము నాలుగు మెడికల్ షాపులను పూర్తిస్థాయిలో తనిఖీ చేయడం జరిగిందని అందులో వివిధ విషయాలను చట్ట అతిక్రమణలను గుర్తించడం జరిగిందన్నారు. మూడు మెడికల్ షాపులలో ఫార్మసిస్టు ఉన్నారని మరో మెడికల్ షాపులో లేకపోవడాన్ని గుర్తించి ఫార్మసిస్టు వచ్చేంత వరకు దుకాణాన్ని మూసివేయాలని ఆదేశించారు. అలాగే ఫార్మసిస్టు ఎ.డి దగ్గరకు వెళ్లి సంజాయిషి ఇచ్చుకున్న తరువాతనే వారి అనుమతితో దుకాణాన్ని తెరవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్ని దుకాణాలలో కూడా అనేక లోపాలు గుర్తించడం జరిగిందని అందరికీ ఇది ప్రథమ తప్పుగా భావించి తగు సూచనలు, సలహాలు ఇచ్చి వాటిని కచ్చితంగా అమలు చేయాలని తెలిపామన్నారు. భవిష్యత్తులో తమ పరిశీలనకు ఇటువంటి చట్టపరమైన అతిక్రమణలు గుర్తించినా ఆ దుకాణాన్ని సీజ్ చేయడం జరుగుతుందని కచ్చితంగా తేల్చి చెప్పాడు. షాపుకు వచ్చే వారికి బిల్లు లేకుండా మందులు అమ్మకూడదని కచ్చితంగా బిల్లులు వేసి ఇవ్వాలని ఆదేశించామన్నారు. డాక్టర్ల ప్రిస్క్రిషన్ లేకుండా ఎలాంటి మందులు అమ్మకూడదని అలా అమ్మితే వారికి దుకాణదారుడు బాధ్యత వహించాల్సి వస్తోందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



స్టాఫ్ నర్సులతో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వైద్యులకు తెలిపారు. శనివారంనాడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన సమస్యలు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆసుపత్రిలో కల్పించాల్సిన కనీస మౌళిక సదుపాయాలు వైద్య పరికరాలు సిబ్బంది కొరత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో గైనకాలజిస్టు స్టాఫ్ నర్సుల కొరత ఉందని వైద్యాధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే విద్యుత్ సమస్య హైవోల్టేజ్ సమస్య వేధిస్తున్నాయని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో బోర్‌వెల్ కనెక్షన్ కూడా ఏర్పాటు చేయాలని మంత్రికి తెలిపారు. అక్కడి సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆసుపత్రి వార్డులు పరిశీలించి రోగుల యోగక్షేమాలను అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు త్రాగునీటి సదుపాయాన్ని తన సొంత నిధులతో అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమాన్ని డి.హెచ్.ఎస్ లలిత, సూపరిన్‌డెంట్ డాక్టర్ శైలజ, ఇతర వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులను నీటితో నింపటానికి ప్రణాళిక చేయండి

**– భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి**
**– కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మిగిలిన 206చెరువులు నీటితో నింపటానికి చర్యలు తీసుకోవాలని, భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల పురోగతి, సాగునీటి సదుపాయాలు, నిల్వలు, నీటి పంపిణీకి సంబంధించిన ప్రణాళికలు, కాలవలసిన ఏర్పాట్లపై వివరంగా ఆరాతీశారు. ప్రజలకు



తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రముఖ నీటి వనరుల ప్రాజెక్టులు వేదావతి, క్రిష్ణగిరి, గుండ్రేవులు, గాజులదిన్నె, కోసిగి, పందికోన (పత్తికొండ) తదితర ప్రాజెక్టులు వాటి వివరాలు, మొదలగు విషయాలపై వివరంగా ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యంగా అవార్డు అయిన భూములకు ఎంత సొమ్ము చెల్లించాలి అన్న విషయాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చేసిన ఒక నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో భూ గర్భ జలాలను పెంచడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బాలచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్, హెచ్‌ఎన్ఎస్ఎస్ ఎస్‌ఈ పాండురంగయ్య, ఎస్‌డిసిలు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ చౌడేశ్వరిదేవిమాత దేవాలయానికి విరాళం



**కోవెలకుంట్ల, మేజర్ న్యూస్ :** కోవెలకుంట్ల మండలం బిజినవేముల గ్రామం లోని చౌడేశ్వరిమాత దేవాలయానికి కర్నూలులో ఏఎస్ఐగా పని చేస్తున్న బత్తుల పెద్ద ఓబులేసు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థనం రూ. 10వేలు విరాళంగా అందించారు. గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఇదే దేవాలయానికి రూ. 1.40 లక్షలు విరాలం ఇచ్చినట్లు ఆయన తెలి పారు. దేవాలయ కమిటీ సభ్యులు తలారి సుబ్బరాయుడు, నారా యణస్వామి, మిత్రుడు రాధాకృష్ణ సమక్షంలో ఈ విరాళం అందిం చడం జరిగిందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తనవం తుగా ఈ విరాళం అందించినట్లు ఏఎస్ఐ పెద్ద ఓబులేసు తెలిపారు.

## అన్ని దానాలకంటే రక్తదానం గొప్పది

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :**అన్ని దానాలలో కంటే రక్త దానం ఎంతో గొప్పదని ఇది ప్రాణదానం తో సమానం అన్ని ఆస్పరి సీఐ గంగాధర్, టీడీపీనాయకుడు, అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదేన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో పెద్దమరివీడు యూత్ స్వచ్ఛంధ సేవా సమితి అధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం కు ఆస్పరి సీఐ గంగాధర్, కదిరికోట ఆదెన్నలు ముఖ్యఅతిథిలుగా హజరయ్యారు. శిబిరం ద్వార వచ్చిన రక్తంను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారు సేకరించారు. ఈ సందర్భంగా సీఐగంగాధర్, కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానం తో సమానం అని యువత గ్రామాభివృద్ధిలో బాగంగా పచ్చదనం పరిశుభ్రత, గ్రాంథాలయాలు ఏర్పాటు, క్రీడా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులక పుస్తకాల పంపిణీ వంచి సేవా కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చేయాలని పిలుపునిచ్చార శిబిరంలో సీఐ గంగాధర్, కార్యదర్శి వీరేశ్ తో పాటు గ్రామ ప్రజలు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసన్న ఆచారి, గౌస్, సేవా సమితి సభ్యులు లింగయ్య, విజయ్. నాగరాజు, నరసింహులు, ప్రకాస్, రాజేష్, మల్లికార్జున, శాంతిరాజు, లాజర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఇండియా సెక్యూరిటీ మార్కెట్‌పై వర్క్‌షాప్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు ఇండియన్ సెక్యూరిటీ మార్కెట్ అంశంపై రెండు రోజుల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ సుబ్రహ్మణ్యం, విభాగాధిపతి డాక్టర్ నీరజారాణిలు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు రీసోర్స్ పర్సన్‌గా సెక్యూరిటీ ట్రైనర్ డాక్టర్ మూర్తి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇండియన్ సెక్యూరిటీ మార్కెట్‌పై వర్క్‌షాపులు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఆర్థిక సాక్షరతను పెంచి, భవిష్యత్తులో పెట్టుబడిదారి వ్యవస్థలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. సిద్ధాంత జ్ఞానం మాత్రమే కాకుండా ప్రాక్టికల్ అవగాహన కూడా ఇవి ఎంతోగానో ఉపయోగకరమని అన్నారు. ఈ వర్క్‌షాపు ద్వారా విద్యార్థులలో ఆర్థిక జ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు పెట్టుబడులపై అవగాహనకు దోహపడతాయని అన్నారు.

## జడ్‌పి ఆవరణలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర



**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జడ్‌పి ముఖ్య కార్యనిర్వహణాధికారి జి నాసరరెడ్డి ఆద్వర్యంలో ఎస్‌బిఎం (గ్రామీణ) స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు-2025 నెలలో గ్రీన్ ఏపిలో భాగంగా జడ్‌పి పరిసర పాంత్రాలను శుభ్రపరచడం జరిగింది. పరిసరాల ప్రాంతంలో మొక్కలు నాటి కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

**విద్యుత్ భవన్‌లో :** నగరంలోని బళ్లారి రోడ్డులో ఉన్న విద్యుత్ భవన్ ఆవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ఉద్యోగులందరికీ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చీఫ్ జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ పొందిన ప్రస్తుత జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం ఉమాపతి తెలిపారు. అలాగే కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బి లత, జె చెన్నకేశవులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నీట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహం



విద్యార్థులకు ప్రోత్సాహక చెక్కులు అందజేసిన కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో చదివి నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రణయ్ బాబు, నితీష్‌నాయక్‌లను జిల్లా కలెక్టర్ రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో మెడిసిన్ పొందిన విద్యార్థులను అభినందిస్తూ ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ చిన్నటేకూరులోని ఏపీఆర్‌జేసీ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీలో ఇంటర్ కోర్సుతో పాటు నీట్ కోచింగ్ ద్వారా మెడికల్ సీట్లు సాధించారన్నారు. ప్రణయ్ బాబుకు తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల, నిలీష్ నాయక్‌కు అనంతపురం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు పొందారన్నారు. మెడిసిన్ సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలలో తోటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులతో అన్యోన్యతతో మెలిగి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న క్లాసుల కోసం మెడిసిన్ పుస్తకాలు, అవసరమైన మెటీరియల్ కొరకు కలెక్టరేట్ రిజర్వ్ ఫండ్ నుంచి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక చెక్కులను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఫిజిక్స్ లెక్చరర్ ఉమామహేశ్వరప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్సీ బి.టి నాయుడు



**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బి.టి. నాయుడును నియమించడంతో శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నివాసంలో పూలే బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బి.టి. నాయుడు మాట్లాడుతూ, ఏపి శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా నియమించడంతో శాసనమండలి సభ్యుల గౌరవాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన విధానాలను అనుసరిస్తానన్నారు. టీడీపీ పార్టీని నమ్ముకొని పార్టీ కోసం ఆహర్నిశలు పాటుపడితే కార్యకర్తలకు అందలమెక్కిచ్చే పార్టీనన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లోభాగంగా, సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలను అమలు చేస్తూ, ప్రజల నమ్మకంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు ఆహర్నిశలు కృషి చేస్తుస్తున్నారన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమే ధ్యేయంగా పెట్టుకొని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ నమ్ముకున్నందుకు రెండు సార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి రెండు సార్లు ఎంపిగా, రాష్ట్ర స్థాయి పదవులను, కర్నూలుజిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు.

## శక్తి యాప్ సేవలపై అవగాహన




**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సప్ నెంబర్లపై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు, శక్తి టీం బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో శక్తి టీం బృందాలు మహిళలు, బాలికలకు పాఠశాల, కళాశాలలో శక్తియాప్, సైబర్‌నేరాలు, డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాలు, ఈవ్‌టీజింగ్‌లపై విస్తృత అవగాహన కల్పించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**– డిఐజి కోయ ప్రవీణ్**




**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** రహదారుల ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు తెలిపారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీస్ అధికారులు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. బైక్‌లు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని వారు సూచించారు.

# కంచె చేను మేస్తే కాచేది ఎవరు..?

- వివిధ కేసుల్లో పట్టుబడిన బైక్‌లను అమ్ముకున్న పోలీసులు
- ఇంటి దొంగలు చేసిన పనిపై గుట్టుగా విచారణ చేస్తున్న ఉన్నతాధికారులు
- దొంగ బండికి పోలీస్ స్టిక్కర్ వేయించి దర్జాగా తిప్పుతున్న హోంగార్డు పట్టించుకోని వైనం




**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కంచె చేనును మేసిన వైనంగా ఉంది కోడుమూరు పోలీసుల తీరు. తమ ఆధీనంలో ఉన్న విలువైన వస్తువులను కాపాడాల్సిన పోలీసులు వాటిని అమ్మేసుకున్న వైనం కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పలు కేసుల్లో సీజ్ చేసిన బైక్‌లను పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ఆధీనంలో ఉంటాయి. అయితే పట్టుబడిన బైక్‌లు స్టేషన్‌లో ఉండడం చూసిన ఆ పోలీసులు వాటిని అమ్మి సొమ్ము చేసుకుందామనే దురాలోచన పుట్టింది. దీంతో పట్టుబడిన బైకులను ఒక్కొక్కటిగా దాదాపు 5బైక్‌లను కోడుమూరులోని కొంతమంది యువకులకు విక్రయించారు. మరో బైక్‌ను ఇదే స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డు వాడుకుంటున్నారు. బైక్‌లో దొంగతనం తీగలాగితే డొంక కదిలినట్లు కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌ఐ ఎస్‌ఐ శరత్ కుమార్ రెడ్డి వాహనాలను తనిఖీ చేస్తున్న



పోలీసులు అమ్మిన బైక్‌లు ఇవే

సమయంలో కర్నూలు నుంచి కోడుమూరుకు హరి అనే యువకుడు ఏపి22ఏఎన్ 0353అనే నెంబర్ గల బైక్‌పై వస్తుండగా ఆపి విచారించాడు. ఆ సమయంలో హరి అనే యువకుడు కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ జగదీష్ తనకు బండిని విక్రయించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన బైక్‌లను ఎలా విక్రయించారని ఆరాతీసి సమాచారాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎస్పీ కోడుమూరు ఎస్‌ఐ ఎర్రిస్వామి కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించి 5బైక్‌లను స్వాధీనం చేసుకన్నారు. మీకు బైక్‌లను ఎవరు విక్రయించారు.. ఎంత డబ్బులు ఇచ్చారు..అనే విషయాలను కొనుగోలుదారుల నుంచి రాబట్టారు. దీంతో విషయాన్ని గోప్యంగా విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు కేసు నమోదు చేశారు. గతంలో కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ వలి సీజ్ చేసిన స్కూటీని విక్రయించారు. కోడుమూరులో పనిచేసి కర్నూలులోని టుటౌన్‌కు బదిలీ అయిన ఓ కానిస్టేబుల్ కూడా వర్కూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సీజైన ద్విచక్ర వాహనాన్ని విక్రయించినట్లు సమాచారం.

**దొంగ బండికి పోలీస్ స్టిక్కర్‌తో దర్జాగా తిప్పిన హోంగార్డు..? :** ఓ కేసులో పట్టుబడి సీజ్ చేసిన బైక్‌ను (ఏపి 21ఏ హెచ్ 0141)కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డు పోలీస్ స్టిక్కర్ వేసుకుని దర్జాగా తిప్పుతున్నాడు. కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ హోంగార్డుతో కలిసి దాదాపు 5బైక్‌లను అమ్ముకున్నారు. అందులో ఫ్యాషన్ ప్రో రెడ్ కలర్ బైక్‌ను ఆ హోంగార్డు పోలీస్ స్టిక్కర్ వేసుకుని దర్జాగా తిప్పుతున్నాడు. ఈ హోంగార్డుకు జిల్లా స్థాయిలో అండదండలు ఉండడంతో ఇక్కడే ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. ప్రస్తుతం కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు అమ్ముకున్న బైకుల్లో హోంగార్డు వాడుకుంటున్న బైక్‌ను కూడా కోడుమూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**జిల్లాలో పోలీసు శాఖ పై పెరుగుతున్న అవినీతి మరకలు :** నెలరోజుల క్రితమే దారి దోపిడీ, వ్యభిచారం కేసులో కర్నూలు తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డు 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కానిస్టేబుల్ అవినీతికి పాల్పడి సస్పెండ్ అయిన ఘటన మరువకముందే కోడుమూరు పోలీస్‌స్టేషన్‌లో జగదీష్ అనే కానిస్టేబుల్‌తో పాటు మరో ఇద్దరు హోంమ్‌గార్డు హెడ్‌కాస్టేబుల్ వివిధ కేసుల్లో పట్టుబడిన బైక్‌లను అమ్ముకోవడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వరుసగా పోలీసులపై ఇలా ఆరోపణలు రావడం పోలీస్ శాఖకు మాయని మచ్చగా మిగులుతుంది ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పచ్చదనం పెంపుకు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి**




**క్రిష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మొక్కలు పెంచుకుంటేనే మానవుడికి మనుగడ సాధ్యమని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అన్నారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరి గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఆమె ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలతోనే స్వచ్ఛమైన గాలి ఉంటుందని దాని ద్వారా రోగాలు దరి చేరవని అన్నారు. అలాగే ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. తమ పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని ఆమె సూచించారు. ఇంటి శుభ్రత పాటిస్తున్న మహిళలు రోడ్డు మీద చెత్తను అలాగే వదిలేస్తుండడంతో విష వాయువులు చేరి అది అనారోగ్యానికి దారి తీస్తుందని పేర్కొన్నారు. రాబోయే తరం కోసం భూగర్భ జలాలను అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందన్నారు. సెప్టెంబరు నెలలో గ్రీన్ ఏపి నినాదంతో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం 7శాతం మాత్రమే ఉందని దీనిని 50 శాతం పెంచుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆమె తెలిపారు. జిల్లాలో పచ్చదనం పెంచడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్యం తగ్గుతుందని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిందేనని కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి పలువురు అధికారుల కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో పోషణ మాసోత్సవాలలో పాల్గొని నలుగురు చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పి వరలక్ష్మి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్, మార్కెట్ యార్డు చైర్మన్ నబీసాహెబ్, తహశీల్దార్ ఎస్ ప్రకాష్ బాబు, జడ్‌పిటిసి సభ్యురాలు కెఈ సుభాషిణి, మాజీ టిడిపి అధ్యక్షులు కటారుకొండ మర్రి శ్రీరాములు, మండల టిడిపి అధ్యక్షులు పి దామోదర నాయుడు, పలువురు అధికారులు, నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంంద్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బి.సి

- అంగన్‌వాడి సెంటర్ అకస్మిక తనిఖీ
- డ్రైనేజి పనుల పరిశీలన
- ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

**బనగానపల్లెమేజర్,న్యూస్:** స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి బనగానపల్లె మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో పర్యటించారు. వారు గ్రామానికి చేరుకోగానే స్థానిక టీడీపీ నాయకులు ఇల్లూరు కొత్తపేట గ్రామ ప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మొక్కలను నాటారు. అనంతరం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుందని మన ఇంటిని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన పర్యావరణాన్ని కాపాడుకోగలమన్నారు. ముఖ్యంగా చెత్తను ఇండ్ల బయట రోడ్లమీద వేయడం వల్ల అపరిశుభ్రతతో అనారోగ్యం ప్రబలి వ్యాధులు విస్తరిస్తున్నాయని ప్లాస్టిక్ రహితంగా మార్చాలనే ఆలోచనతో కంకణం కట్టుకొని పని చేస్తున్నామని మన ఇంటిని మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు రాష్ట్రం పరిశుభ్రం అవుతుందని తెలిపారు. కేవలం ప్రచారాల కోసం మొక్కలు నాటి ఫోటోలు దిగకుండా చిత్తశుద్ధితో వాటిని సంరక్షించి మహావృక్షాలు చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తమ సతీమణి బి.సి ఇందిరమ్మ ప్రతిరోజు తిరుగుతూ మొక్కల సంరక్షణపై దృష్టి సారిస్తూ పర్యావరణాన్ని కాపాడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న డ్రైనేజి పనులను వారు తనిఖీ చేశారు.



అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంగన్‌వాడి పాఠశాలను తనిఖీ చేసి అంగన్‌వాడి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 100శాతం చిన్నారులు హాజరయ్యేలా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

# 7 మంది పోలీసులకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి, జిల్లా బదిలీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో వివిధ స్టేషన్లలో పనిచేస్తున్న 7మంది పోలీసులు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. కర్నూలు జిల్లాలోని పిసిఆర్‌లో పనిచేస్తున్న లక్ష్మన్న నాయక్, పత్తికొండలో పనిచేస్తున్న జి శ్రీనివాసులు, కర్నూలు వన్ టౌన్‌లో పనిచేస్తున్న వి బాల రమేష్, ఆదోని వన్ టౌన్‌లో పనిచేస్తున్న యు అశోక్ కుమార్, కర్నూలు వన్‌టౌన్‌లో పనిచేస్తున్న ఎస్‌కలందర్, కర్నూలు ట్రాఫిక్‌లో పని చేస్తున్న ఎస్ గిరిబాబు, ఆదోని త్రీ టౌన్‌లో పనిచేస్తున్న బి పరుశురామ్‌లకు జిల్లా అధికారులు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. వీరిని నంద్యాల జిల్లాకు బదిలీ చేసినట్లు శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బదిలీ అయిన వారు వెంటనే నంద్యాల జిల్లా హెడ్‌క్వార్టర్‌లో రిపోర్టు చేసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉల్లి చేసే మేలు తల్లి చేయదు.. అయితే రైతు కంట కన్నీరు

- గిట్టుబాటు ధర లేక లబోదిబోమంటున్న ఉల్లి రైతులు
- ఉల్లి రైతుల కన్నీళ్లకు సీఎం చంద్రబాబు బాసట

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉల్లి చేసే మేలు తల్లి చేయదు అనే సామెత వాడుకలో ఉండగా ప్రస్తుతం ఉల్లి రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నది. గిట్టుబాటు ధరలే క లబోదిబోమంటున్న ఉల్లి రైతులకు నేనున్నాంటూ వారి కన్నీళ్లు తుడిచేందుకు సీఎం చంద్రబాబు బాసటగా నిలిచారని మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు వేర్వేరుగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్, బైరెడ్డి శబరిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి



మంత్రి ఎన్‌ఎండి ఫరూక్



ఎంపీ బైరెడ్డి శబరి

హామీని నిలబెట్టుకుంటున్నదని రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు శుభవార్త చెప్పిందని ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సాయం అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం రూ.100కోట్లకు పైగా భారం పడినా రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకడుగు వేయకూడదని స్పష్టం చేసిందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని, ఈఆర్థిక సాయం ద్వారా 24,218మంది రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. మామిడి పంటకు కిలోకు రూ.4ల చొప్పున రూ.260కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని రూ.273కోట్లు ఖర్చు చేసిందన్నారు. కోకో గింజలకు కిలోకు రూ.50లు చెల్లించిందని దీనికోసం రూ.50కోట్లు, కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి రూ.50లు నష్టపరిహారం ఎకరానికి రూ.5వేలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12చొప్పున ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించిందన్నారు. రైతులకు 90శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.1670కోట్ల బకాయిలను కూడా చెల్లించిందన్నారు. యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తుందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఉల్లి రైతులు రోడ్డెక్కారన్నారు. రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దైన్యస్థితిలోకి జగన్‌రెడ్డి ప్రభుత్వం నెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణకు బీరాలు పలికాడే గాని వీసమంతా కూడా చేయలేక మడమ తిప్పాడని అన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్త రైతులకు అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దూసుకుని పోతుందని వారు స్పష్టం చేశారు.